2. యేసుసామి నీకె నేను
దోసి లొగ్గి మ్రొక్కెదన్
తీసివేతు లోకయాశల్
యేసు చేర్చుమిప్పుడే.

3. నేను నీవాడను యేసు
నీవును నావాడవు
నీవు నేను నేకమాయె
నీ శుద్ధాత్మ సాక్ష్యము.

4. నీకు నన్ను యేసు ప్రభూ
ఈయనేనె యేగితి
నీదు ప్రేమశక్తి నింపు
నీదుదీవె నియ్యవే.

5. యేసు నీదె నా సర్వాస్తి
హా సుజ్వాలన్ బొందితి
హా సురక్షణానందమా
హల్లెలూయా స్తోత్రము.

*అను : ఎం. జి. రామాంజులు*

# సేవ - ప్రతిఫలము

## 456 క్రైస్తవ సేవ

రా -సావేరి (చాయ : తనువు నా దిదిగో) తా-రూపకము

సంతసంబున వత్తు - సర్వేశ్వరుని చిత్త - మెంతయు నెరవేర్చను = వంతలు విడి నాదు - నంతరంగము కదుర - నెంతో విశ్వాసమున - వెంట వత్తును బ్రభువా ॥సంత॥

1. సురుచిరమగు మరియ - సూనుని యాజ్ఞలు - శిరమున నిడికొందును = మరియ మనసుతో - మార్తమ్మ కరములతో ఁ - బరమ సౌఖ్యముఁ బొంద - భక్తితో సేవింతు ॥సంత॥

2. నారాజు సేవ దు - ర్భరమై బాధగ నున్న - భారంబుగను దోఁచదు = సారెసారెకుఁ దనదు - చక్కని చిఱునవ్వు - వారించి భారమున్ - ధీరత నొసగును ॥సంత॥

3. కారుణ్యమున నాదు - కల్మషమయ హృదయ - భారములను మోసితి = ఆ రాజ్యమునఁగల - యాస్తికై నా చిత్త - మాలసింపఁగ నెత్తి - యందే స్థిరముగ నుంచు ॥సంత॥

4. ఈ యుర్వి నేఁజేయు - సేవకు ఫలములు - నీ చోటఁ గనుఁగొందునే = కాయం బీధర - కర్మలం గరపిన - నా యాస్తి నా హృదయ - మాలో కమున మందు ॥సంత॥

*- మొలతాటి విద్యానందము*



## 457 క్రీస్తు కొరకు సేవ

రా -ఖరహరప్రియ (చాయ : ప్రభువా పంపుమా) తా-ఆది

శ్రీ యేసుని వేఁడు - మనసా - సేవింపవే నేఁడు = నీ యఘములను బాపియు నిను నెడ - బాయక కడు సహాయము జేసెడి ॥శ్రీ యేసు॥

1. పాపంబులు వీడి - పశ్చా - త్తాపబంబును గూడి - దాపున జేరుము - దయగల ప్రభువు నీ - పాపముఁ బాపియుఁ పాలించును ధర ॥శ్రీ యేసు॥

2. దేవుని మరువకుము - దైవ - సేవను మరువకుము = జీవపుఁ త్రోవను - స్థిరముగ నడువను - పావన మనసును - బ్రాపుగ నిచ్చెడి ॥శ్రీ యేసు॥

3. రక్తము చిందించెఁ - ప్రభువు - రక్తితో నీ కొరకు = రక్తపు టూటల - శక్తిని నమ్మిన - ముక్తి కలుగును - భక్తితో నీవు ॥శ్రీ యేసు॥

4. సిలువయే నీ ఘనము - క్రీస్తు - సిలువయే నీ ధనము = సిలువయే భాగ్యము - తులువల కెల్లను -సిలువ వలననే -కలుగును రక్షణ ॥శ్రీ యేసు॥

*- బునమల్ల బెంజమిన్*

## 458 సేవ కిదే యుక్త సమయము

రా -సౌరాష్ట్ర తా-అట

ప్రభు సేవ కిదియే సమయంబు - ప్రజల విమల - ఫలముల నొంద నిదియే సమయంబు ॥ప్రభు॥

1. మరణంబు బడయక మున్నే - ఘోర - తరమైన పాపాత్ము - లరసి గుణ పడఁగ - నరక వేదనఁ బాపు కొరకు - దేవుఁ [1]దరిమురి తరి యెంతో- కరుణతో నొసఁగెఁ ॥బ్రభు॥

2. కరుణ గల్గెడి దివసములలో - నీవు - పరమ భాగ్యంబులు - బడయుంగ వచ్చు - మరణం బెరిఁగిన జీవాత్మ - యద్ది - మఱచెదవి ది యెంతో - [2]అరుదై యున్నది నా ॥ప్రభు॥

---

[1]మంచి. [2]ఆశ్చర్యము.